పత్రికాప్రకటన కాకినాడ అక్టోబరు 2, 2019.

కాకినాడ రేచర్లపేట 6వ వార్డులో ఏర్పాటు చేసిన వార్డు సచివాలయ భవనంను బుధవారం నాడు కాకినాడ సిటీ శాసన సభ్యులు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్ఎల్ఏ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్ మ్మోహనరెడ్డి ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికి గ్రామ వార్డు సచివాలయాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పెన్షన్ రాకపోయినా, రేషన్ కార్డు, ఇళ్లు, ఫీజు రియాంబర్స్‌మెంట్ ఏదిలేకపోయినా పెండింగులో ఉన్న సచివాలయానికి ధరఖాస్తు చేయాలని తదుపరి తెలియజేస్తే 72 గంటల్లో పరిష్కారించాలని సిఎమ్ ఆదేశాలు ఇచ్చారన్నారు. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ వలన ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడనవసరం లేదని అధికారులు, సిబ్బంది, ప్రజల ఇళ్ల వద్దకే వచ్చి సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తారని ఎమ్ఎల్ఏ తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాకినాడ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ సుంకరపావని, కమీషనర్ కె.రమేష్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది వార్డు కార్పోరేటరు బండిసత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

( సమాచారశాఖచే జారీ)

s